క్లుప్తంగా

నేడు పదో వార్డులో జగనన్నతో జనం-గోపన్నతో మనం

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని 10వ వార్డు ఎంబేరియన్‌పేటలో జగనన్నతో జనం – గోపన్నతో మనం కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వార్డు ఇన్‌చార్జ్‌లు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మొగల్తూరు డీటీగా సూర్యనారాయణ రాజు



మొగల్తూరు: మొగల్తూరు మండల డిప్యూటీ తహసీల్దార్‌గా కె.సూర్యనారాయణరాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. పాలకోడేరు రెవెన్యూ కార్యాలయంలో రీ సర్వే డీటీగా విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణ రాజు బదిలీపై మొగల్తూరు వచ్చారు. ఇప్పటి వరకూ ఇక్కడ విధులు నిర్వహించిన జి.నరేష్ కుమార్ పాలకోడేరు డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. డీటీగా బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణ రాజుకు కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.

జవానుల త్యాగం మరువలేనిది

పెనుగొండ: పుల్వామా దాడిలో అసువులు బాసిన జవానుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదంటూ అమర జవానులకు విద్యార్థులు నివాళులర్పించారు. బుధవారం సిద్ధాంతంలో సిద్ధాంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు సంయుక్తంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. త్యాగధనులకు అండగా నిలవాలంటూ పిలుపునిచ్చారు.

మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం నరసాపురం మండలం పసలదీవి గ్రామంలో రూ.54.10 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాంకు, గ్రామంలోని హరిజనపేట, కొత్తపేట, శెట్టిబలిజపేట, పసలదీవి తదితర నాలుగు నివాసిత ప్రాంతాలకు సంబంధించిన పైపులైన్ నిర్మాణ పనులకు ఆయన బుధవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక తుఫాను రక్షిత భవనంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో ఎన్నడూ లేని విధంగా ఈ ఐదు సంవత్సరాలు కాలంలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనకు జగన్‌మోహన్‌రెడ్డి పాలనకూ తేడాను గమనించి సీఎం జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ఆశీర్వదించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పరిపాలను ప్రజల వద్దకు చేరువ చేశామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూరుశాతం అమలు చేసిన ప్రభుత్వం తమదేనన్నారు. పింఛన్‌ను రూ.3 వేలకు పెంచామని, 1వ తేదీ ఉదయాన్నే వలంటీర్ల ద్వారా ఆ మొత్తాన్ని ఇంటి వద్దే పంపిణీ చేస్తున్నామన్నారు. పసలదీవి గ్రామంలో తమ ప్రభుత్వ హయాంలో ఈ ఐదేళ్ల కాలంలో రూ.17కోట్లతో అభివృద్ధి, రూ.13 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేశామన్నారు. గ్రామంలో కావాల్సిన నీటి అవసరాల కంటే రెట్టింపు నీటిని అందిస్తామని, వచ్చే వేసవినాటికి పనులు పూర్తి చేసి శివారు ప్రాంతాలకు సైతం స్వచ్ఛమైన మంచినీరు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా ఓహెచ్ఎస్ఆర్ స్థలాన్ని నిర్మించనున్న స్థలాన్ని దానం చేసిన స్థలదాత పులపర్తి సత్యనారాయణను ఎమ్మెల్యే ప్రసాదరాజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు పులపర్తి రాంబాబు, మల్లుల సత్యనారాయణ, లేసుపార్కు అధ్యక్షురాలు పులపర్తి మహాలక్ష్మి, ఎల్బీచర్ల పీఏసీసీ చైర్మన్ కొట్టు వెంకట్రావు, చినమిల్లి చందు, దొంగ మోహనరావు, పాలారాంబాబు, మైలాబత్తుల శ్రీను, తన్నీడి గిరి, కొట్టు ఏడుకొండలు, పులపర్తి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



పసలదీవి గ్రామంలో తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

మొగల్తూరు: మండలంలోని కాళీపట్నం పడమర గ్రామంలో నూతనంగా నిర్మించనున్న వినాయకుని ఆలయ నిర్మాణానికి సంబంధించి బుధవారం శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దొంగ నాగముని, వైఎస్సార్ సీపీ నాయకులు కోడె మదన్ మోహన్, జక్కంశెట్టి ఏడుకొండలు, కవురు ఆదినారాయణ,జక్కంశెట్టి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం



సిద్ధాంతంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: వసంత పంచమి సందర్భంగా సిద్ధాంతం జ్ఞాన సరస్వతీ సాయినాథుని ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి బెంగుళూరుకు చెందిన గణపతి శాస్త్రి వేద మంత్రాలతో సరస్వతీ అమ్మవారికి పూజలు అభిషేకాలు, కుంకుమార్చనలు వేడుకగా నిర్వహించారు. అనంతరం సిద్ధాంతం పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శనం చేసుకుని, వారి చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.

సీఎం జగనన్నను ఆశీర్వదించండి



లక్ష్మీనగర్‌లో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతీ ఒక్కరూ అండగా నిలిచి మరోక అవకాశం కల్పించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. పట్టణంలోని 10వ వార్డు లక్ష్మీనగర్‌లో బుధవారం 'జగనన్నతో జనం-గోపన్నతో మనం' కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడాల గోపి ఇంటింటికీ వెళ్లి ప్రజల్ని నేరుగా కలిసి, వారికి నవరత్నాల పథకాల్లో ఏ ఏ పథకాల ద్వారా లబ్ధి పొందారో అడిగి తెలుసుకున్నారు. అక్కచెల్లెమ్మలకు అన్నగా నిలిచిన సీఎం జగన్‌కి వచ్చే ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబం లోనూ రూ.2లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ప్రయోజనం పొందారన్నారు. మళ్లీ సీఎంగా జగన్‌ని ఎన్నుకుంటే పేదల జీవితాలు మార్పు చెందుతాయన్నారు. మహిళలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు రాజకీయ పదవుల్లోనూ రిజర్వేషన్ సౌకర్యం కల్పించారన్నారు.

దమ్మయ్యపత్తి డ్రెయిన్ సిల్టు తొలగించాలి

లక్ష్మీనగర్‌ను ఆనుకుని ప్రవహిస్తున్న దమయ్యపత్తి డ్రెయిన్‌లో సిల్టు తక్షణం తొలగించడానికి చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్‌కి గుడాల గోపి ఫోన్‌లో సూచనలు చేశారు. అలాగే అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి లక్ష్మీనగర్‌లో డ్రెయినేజీ మరమ్మతులు చేయించాలని సూచించారు. పారిశుద్ధ్యం మెరుగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు, వార్డు ఇన్‌చార్జ్ చదవలవాడ సాల్మన్, వార్డు నాయకులు నక్కా చిత్తరంజన్‌దాస్, ఉండ్రాజవరపు రవికుమార్, మాముదూరి నాగమణి, నక్కా సహదేవుడు, బందెల బాబూరావు, రొక్కాల మేరీ, చదలవాడ జయబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యస్థాపనే లక్ష్యం

పెనుమంట్ర: గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేసి అందుకు అనుగుణంగా గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాధరాజు అన్నారు. బుధవారం పెనుమంట్ర 1,2 సచివాలయాల పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగున్నరేళ్ల కాలంలో కోవిడ్ కారణంగా అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటూ గ్రామీణ అభివృద్ధి పేదల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేశామన్నారు. అనంతరం పెనుమంట్రలో అంబేడ్కర్ సెంటర్‌లో రూ.20 లక్షలతో, బ్రాహ్మణ చెర్వులో వైఎస్ రాజశేఖరరెడ్డి కాలనీలో రూ.60 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా రాజీవ్‌కాలనీలో రూ. 15 లక్షలతో నిర్మించే ఎస్సీ కమ్యూనిటీ హాలు రూ.10 లక్షలతో నిర్మించే నాయిబ్రాహ్మణ కమ్యూనిటీ హాలు భవన నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక ప్రసన్నకుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, వైస్ ఎంపీపీలు ఈది అనిత, వాసంశెట్టి కిరణ్, ఉపసర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు, ఎంపీటీసీ సభ్యులు చింతపల్లి మంగాదేవి, గండి రామారావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మేడపాటి వెంకటేశ్వరరావు వైఎస్సార్ సీపీ మండల యువజన విభాగంఅధ్యక్షులు కొవ్వూరి నాగరాజు మోహన్‌రెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షుడు తేతలి సూర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెనుమంట్రలో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

నరసాపురం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అన్నారు. పట్టణంలోని గాంధీనగర్ సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ జగనన్న సురక్ష ఫేజ్-2 కార్యక్రామన్ని పట్టణమంతా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేస్తుందని వివరించారు. పేద, మధ్య తరగతి ప్రజలు రోగాల బారినపడి అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని చెప్పారు. ఈ శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేయిస్తారని వివరించారు. మరోపక్క ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తి బలోపేతం చేస్తామని చెప్పారు. 16,17 వార్డులకు సంబంధించిన ప్రజలకు శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, డాక్టర్ మోహన్ పాల్గొన్నారు.



నరసాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న బర్రి శ్రీవెంకటరమణ

పాలకొల్లులో...

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని అచ్చుగట్లపాలెంలో గల 16, 17వార్డులకు సంబంధించి వార్డు సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, డాక్టర్లు గంగాభవాని, లావణ్య రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, వార్డు ఇన్‌చార్జ్ గుణ్ణం సురేష్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చినిమిల్లి గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నీటి ఎద్దడి లేకుండా సమన్వయంతో పని చేయాలి

పెనుమంట్ర: అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వేసవిలో రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు ఇబ్బందులు లేకుండా చూడాలని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి కోరారు. పెనుమంట్ర మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తాగునీరు సాగునీరు సక్రమంగా అందేందుకు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుందని వాటిని సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. ముఖ్య అతిథి జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి మాట్లాడుతూ గ్రామాలలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు కూడా గణనీయంగా చేపట్టి పూర్తి చేశామన్నారు. ఈసందర్భంగా జిల్లాలో రిపబ్లిక్‌డే సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకుని ఇటీవల తూర్పు గోదావరి జిల్లాకు బదిలీపై వెళ్లిన తహసీల్దార్ డీవీఎస్ అశోక్‌వర్మను స్థానిక ప్రజా ప్రతినిధులు, సమావేశంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాలలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఈది అనిత, వాసంశెట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి

అధికారుల హామీతో ఆందోళన విరమణ

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని రామయ్య హాలు జీ+1 లే అవుట్‌లో అమ్మవారి విగ్రహం కోసం మునిసిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున హిందువులు బుధవారం ఆందోళనకు దిగారు. ఉదయం నుంచి రాత్రి 8 గంటల వరకు ఆందోళన కొనసాగింది. విశ్వహిందూ పరిషత్, ఆర్‌ఎస్ఎస్, భజరంగదళ్ కార్యకర్తలు సంఘీభావంగా పాల్గొన్నారు. డిప్యూటీ కలెక్టర్ భీమారావు, ఆర్డీఓ ఎంఏ అంబరీస్, డీఎస్పీ కె.రవి మనోహరాచారి మునిసిపల్ కార్యాలయానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చలు జరిపారు. మునిసిపల్ సిబ్బంది జీ+1 కాలనీ నుంచి తీసుకువచ్చిన అమ్మవారి విగ్రహాన్ని తమకు అప్పగించాలని ఆ కాలనీ వాసులు పట్టుబట్టారు. అయితే మూడు రోజుల పాటు అమ్మవారి విగ్రహానికి పూజలు జరుపుకోవచ్చని, అలాగే వచ్చే సోమవారం అమ్మవారి విగ్రహాన్ని అప్పగిస్తామని ఆందోళనకారులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



పాలకొల్లు మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

పోడూరు: కవిటం గ్రామంలో శ్రీ సహస్రచండీ సహిత మహాసౌర పూర్వక చతుర్వేద స్వాహాకార సహిత దశమహావిద్యా పూర్వక అతిరుద్ర మహాయాగ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీ అలివేలు మంగమ్మ, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దివ్య కళ్యాణోత్సవంను వేదపండితులు, భక్తులు వైభవంగా నిర్వహించారు. యాగమహోత్సవాల్లో భాగంగా బుధవారం వేదపండితులు రుద్రహోమం, అరుణహోమం, చండీహోమం, ఈశ్వరునికి రుద్రపారాయణల అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. జంధ్యాల శ్రీనివాసశర్మ(నెలమూరు శర్మ), సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, పడాల వెంకట సత్యనారాయణరెడ్డి (అబ్బు), మేడపాటి రామారెడ్డి, కర్రి రామిరెడ్డి, పాలసత్తి రామిరెడ్డి(రాజా), కర్రి గంగాధరరెడ్డి, బాలాజీరెడ్డి , మండ కాశీవిశ్వనాధరెడ్డి, గుడిమెట్ల రామకనకారెడ్డి, సత్తి రామచంద్రారెడ్డి, సత్తి మురళీకృష్ణారెడ్డి తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

వేడుకగా వెంకన్న కల్యాణం

పెనుగొండ: అఖిల భారత శ్రీ వాసవీ పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యంలోని వాసవీ శాంతిధాంలోని ద్వాదశ జ్యోతిర్లింగ మందిర ప్రతిష్టాపన ప్రథమ మహోత్సవం సందర్భంగా వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. బుధవారం రాత్రి ద్వారకాతిరుమల క్షేత్రం నుంచి వచ్చిన అర్చకస్వాములతో పద్మావతి,వేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు కల్యాణోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి కృష్ణానందపురిస్వామిజీ, ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ పీఎస్ గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.



పోడూరు: కవిటంలో వేంకటేశ్వరుని ఉత్సవమూర్తిని దర్శించుకుంటున్న భక్తులు

20 మున్సిపల్ షాపులకు బహిరంగ వేలం



షాపుల బహిరంగవేలం నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం: పట్టణంలోని మండ సత్యనారాయణ మూర్తి, ఫిష్ మార్కెట్ మున్సిపల్ కాంప్లెక్స్‌ల్లో ఖాళీగా ఉన్న 20 షాపులకు లీజుకిచ్చే నిమిత్తం బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. హెచ్చు పాటదారులకు మూడు సంవత్సరాల కాల పరిమితితో షాపులు అప్పగించారు. మరో 20 షాపులకు ఈ నెల 16న బహిరంగ వేలం నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు చెప్పారు. తగిన ధరావత్తు చెల్లించి, సాల్వెన్సీ చూపించి పాటలో పాల్గొనాలని చెప్పారు. షాపుల రిజర్వేషన్ ఇతర వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నానాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

[illegible]

పి.డి.యస్.వి.బాలాజీ B.Com., B.L., అడ్వకేటు, పాలకొల్లు, సెల్ నెం.94904 39732

కొట్లు అద్దె లైసెన్సు హక్కు టెండర్-కమ్- బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం పట్టణంలో గల శ్రీ [illegible] తేదీ.1.06.2024 నుండి 31.05.2027 వరకు 3 సం. [illegible] తే.27.02.2024 [illegible]

క్ర.నెం.	షాపు వివ. డోర్ నెం.	షాపు కొలతలు	డిపాజిట్
1	షాపు నెం.-1, 7-3-16	14.5 X 8	10,000/-
2	షాపు నెం. 2, 7-3-16	14.5 X 8.10	10,000/-
3	షాపు నెం.-3, 7-3-16	14.5 X 8.10	10,000/-
4	షాపు నెం. 4, 7-3-16	14.5 X 8.10	10,000/-
5	షాపు నెం.-5, 7-3-16	16.3 X 17.6	10,000/-
6	[illegible] 6, 7-3-15/1	5.5 X 14.5	20,000/-
7	షోడా షాపు -7, 7-3-15	16.10 X 5.4	10,000/-

నరసాపురం తేది.14.02.2024 — కార్యనిర్వహణాధికారి, శ్రీ [illegible] దేవస్థానం, నరసాపురం

కొట్లు అద్దె లైసెన్సు హక్కు టెండర్ - కమ్ - బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం మండలం, నరసాపురం పట్టణంలో [illegible] 11 షాపులకు తే.01-03-2024 నుండి 28-02-2027 వరకు 3 సం. [illegible] తే.27-02-2024 [illegible] 10.00 గం. [illegible]

క్ర.నెం.	షాపు నెం.	షాపు కొలతలు	అప్సెట్ డిపాజిట్ రూ.
1	షాపు నెం.1	10.4 X 11	10,000/-
2	షాపు నెం.2	8.8 X 7.6	10,000/-
3	షాపు నెం.3	6.8 X 7.10	10,000/-
4	షాపు నెం.4	8.11 X 18.7	10,000/-
5	షాపు నెం.5	8.11 X 8.4	10,000/-
6	షాపు నెం.6	9.2 X 9.9	10,000/-
7	షాపు నెం.7	7.10 X 8.2	10,000/-
8	షాపు నెం.8	6.4 X 5.11	10,000/-
9	షాపు నెం.9	8.8 X 6	10,000/-
10	షాపు నెం.10	5.10 X 8.9	10,000/-
11	షాపు నెం.11	22 X 15.8	10,000/-

[illegible]

నరసాపురం తేది.14-02-2024 — కార్యనిర్వహణాధికారి, శ్రీ [illegible] దేవస్థానం, నరసాపురం, ప.గో.జిల్లా, [illegible]

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

నరసాపురం డివిజన్

9010223729 (ఆచంట)

9010201609 (నరసాపురం)

9505507552 (పాలకొల్లు)

Office mail : tpgadvt@gmail.com

ఎస్సైగా ఎంపికైన జ్యోతికి సత్కారం

పాలకొల్లు అర్బన్: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఫలితాల్లో ఛాంబర్ కళాశాల విద్యార్థిని కొప్పిశెట్టి జ్యోతి ఎస్సైగా ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కేవీఆర్ నరసింహరావు, సెక్రటరీ కలిదిండి రామరాజు, ప్రిన్సిపాల్ డా. డి వెంకటేశ్వరరావు తదితరులు బుధవారం జ్యోతిని శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వోల్గా, అధ్యాపకులు, విద్యార్థులు జ్యోతిని ప్రత్యేకంగా అభినందించారు.

16న దేశవ్యాప్త సమ్మె

ఉండి: కార్మిక, కర్షక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె విజయవంతం కోరుతూ చేపట్టిన మోటార్ సైకిల్ యాత్ర బుధవారం ఉండి సెంటర్‌కు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జేఎన్వీ గోపాలన్ మాట్లాడుతూ ప్రధాని మోదీ విధానాలను ఎండగట్టారు. కార్యక్రమంలో నాయకులు గొర్ల రామకృష్ణ, మండ సూరిబాబు, రామకూరి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకం లాభదాయకం



తేనెటీగల పెంపకంపై మాట్లాడుతున్న కేవీకేప్రోగ్రాం కోఆర్డినేటర్ మల్లికార్జునరావు

ఉండి : తేనెటీగల పెంపకం లాభదాయకమని కేవీకే ప్రోగ్రామం అధికారి డాక్టర్ మల్లికార్జునరావు అన్నారు. బుధవారం స్థానిక కేవీకేలో తేనె టీగల పెంపకంపై ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తేనెటీగల పెంపకం వల్ల తేనెతో పాటు పలు ఉప ఉత్పత్తులకు గిరాకీ ఉందన్నారు. కీటక విభాగం శాస్త్రవేత్త రాజేష్ మాట్లాడుతూ తేనెటీగలలో రకాలు, ఉప ఉత్పత్తులు, పెంపకం వంటివాటిపై అవగాహన కల్పించారు. ఆసక్తి ఉన్న యువకులు, మహిళలు తదుపరి శిక్షణలో పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్ డెబోరా మెస్సియానా, ఎ.శ్రీనివాసరావు, పి.వినయలక్ష్మి, బి.రజిత పాల్గొన్నారు.

యెహోవా భక్తుల మరణం ఆయన దృష్టికి విలువ గలది - కీర్తనలు 116:15

ఆదరణ కూడిక

మంచితనం, మానవత్వంతో అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ,కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా అందరి హృదయాల్లో సుస్థిరస్థానం ఏర్పరుచుకొన్న మా తల్లి గారైన శ్రీమతి నల్లి రాజమ్మ గారి మృతి మాకు ఎన్నటికీ తీరని లోటు. సదా వారి స్మృతులు మా మదిలో పదిలం



శ్రీమతి నల్లి రాజమ్మ గారు
W/o (లేటు) నల్లి చల్లాలు గారు
సీతారాంపురం, నరసాపురం మండలం
జననం :1945 మహిమ ప్రవేశం :12-02-2024

కుమారులు - కోడళ్ళు :
నల్లి పెద్దిరాజు - రోజ్‌లీన్ (హై కోర్ట్ అడ్వకేట్)
నల్లి రవిరాజు - స్వరూపరాణి
నల్లి రాజబాబు - ప్రియదర్శిని

కుమార్తె - అల్లుడు :
బద్దా మంగతాయారు - వరప్రసాదరావు

మనుమలు, మనుమరాండ్రు : నల్లి షాలేమ్‌రాజు, నల్లి జోసెఫ్ రాజు, నల్లి సామ్యూల్ రాజు, నల్లి ఎస్తేరు రాణి, నల్లి స్టీఫెన్, బద్దా రాజేష్, బద్దా శివ కుమార్, బద్దా సుందర కుమార్, మునిమనుమలు,ముని మనుమరాండ్రు మరియు కుటుంబసభ్యులు

ఆదరణ కూడిక : ది.16.02.2024 శుక్రవారం ఉదయం 10 గంటలకు నరసాపురం మండలం, సీతారాంపురం గ్రామం కొత్తపేటలో గల మా స్వగృహం నందు జరుగును. సెల్ :9885511977,9493209457